మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 23 డిసెంబరు 2024 పేజీలు 8

- రోడ్డు మట్టిని రోడ్ల కే వేస్తున్నా కాంట్రాక్టర్లు, పట్టించుకోని అధికారులు
- పాత రోడ్డుకు తీసిన కంకర పెద్ద మొత్తంలో నిల్వ చేసుకొని మళ్ళీ కొత్త రోడ్డుకు వాడే అవకాశం

## గ్రామీణ రోడ్లు

# అంతా నాసిరకమే...!



**మద్దూరు మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం ఎంత మెరుగ్గా ఉంటే అంత సులువుగా రవాణా సాగడంతో పాటు రైతు పండించిన పంట ఇతర సౌకర్యాలకు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందనేది వాస్తవం. గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా.. వ్యవహరిస్తూ వారు ఆడింది ఆట పాడింది పాటగా చేసిన పనులకు ఎక్కడ పరిశీలన లేకపోవడం జరిగింది నేడు కూడా అదే విధంగా కాంట్రాక్టర్లు, కనీసం కల్వర్టు లకి క్యూరింగ్ కూడా చేయడం లేదు రోడ్డు పై దుమ్ములేస్తే కూడా వాటర్ పెట్టడం లేదని జనాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కనీసం నాణ్యత ప్రమాణాలు పట్టించుకోకపోవడంతో కోట్లల్లో ప్రజా ధనం పూర్తిగా దుర్వినియోగం అయిందని విమర్శలు ఉన్నాయి. ఇదే తంతు నిత్యం కొనసాగుతూనే ఉందని ఆరోపణలు ఉన్నాయి. అలాంటి పరిస్థితులే ఇటీవల మద్దూరు మండల కేంద్రం నుండి 15 కిలోమీటర్లు లింగల్ చెడ్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను అదేవిదంగా మద్దూరు నుండి నారాయణపేట వరకు దాదాపుగా 18 కిలోమీటర్లు 58 కోట్ల నిధులతో డబుల్ రోడ్లు ప్రభుత్వం మంజూరు చేసింది. రోడ్లకు ఇరువైపులా గుంతలు ఉన్నా కూడా వాటిని పూడ్చే పని కాంట్రాక్టర్ చేయడం లేదు ఓ కాంట్రాక్టర్ మాత్రం పాత రోడ్డుకు తీసిన కంకర పెద్దమొత్తంలో డంపు చేసి అదే కంకరను రోడ్డుకు వాడే అవకాశం ఉందాని

2లో

**మీడియాకు వార్త సేకరణకు వెలితే బెదిరింపులా..**

రోడ్డు నాణ్యత ప్రమాణాలను అధికారులు పరిశీలిస్తున్న విషయం మీడియాకు తెలిసి అక్కడికి వెళ్లడంతో.. ఫోటోలు ఎందుకు తీస్తున్నారు, మమ్ములను అడగాలి కదా అని అధికారులు అనడం.. తదుపరి విలేకరులపై కాంట్రాక్టర్ ఏం చేసుకుంటారో చేసుకోండి అని దబాయిస్తూ.. కాంట్రాక్టర్ వద్ద ఉన్న వ్యక్తితో ఫోటోలు తీస్తున్న వారిని కూడా కవర్ చేయి అని బెదిరించే ప్రయత్నం చేశాడంటే... అతని పలుకుబడి ఏ మేరకు ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.



## కోర్టు స్థలం విషయంలో..

# మెజార్టీని పరిగణలోకి తీసుకుంటాం

- సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తాం - ఎంపి మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే సంపత్





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మెజార్టీ ప్రజలు, న్యాయవాదుల నిర్ణయం అమలు కావడానికి మా వంతు బాధ్యత తీసుకుంటామని పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్లు అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు సముదాయ నిర్మాణ స్థలం విషయంలో ఏర్పడిన ప్రతిష్టంబన తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం గద్వాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ రఘురామి రెడ్డి అద్వర్యంలో పెద్ద సంఖ్యతో ఉన్న న్యాయవాదుల బృందం పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్లను హైదరాబాదులోని వారి నివాసాల్లో ఆదివారం వేరువేరుగా కలిసింది. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మల్లు రవి, ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్లు న్యాయవాదులతో సమావేశమై చాల సేపు ఈ సమస్యపై చర్చించారు. దాదాపు గంటన్నర పాటు ఈ భేటీలు సాగాయి. గతంలో తీసుకొన్న స్థలం నిర్ణయం ఇప్పుడు ఎందుకు మార్చాలి? అందుకు గల బలమైన కారణాలేమిటో తెలుసుకున్నారు. పూడురు శివారులో కోర్టు నిర్మిస్తే ప్రజలకు, న్యాయవాదులకు కలిగే ఇబ్బందులు, అసౌకర్యాలను సీనియర్ అడ్వకేట్లు సుధాకర్, ఖాజా మోహినుద్దీన్, ఇస్మాయిల్, విష్ణువర్ధన్ రెడ్డి తమ వెంట తెచ్చుకున్న మెటీరియల్ ఇతర ఆధారాలను ఎంపీ, మాజీ ఎమ్మెల్యే ముందు ఉంచారు. తమ మొదటి ప్రాధాన్యత పిజెపి కాలని లోనేనని అక్కడే న్యాయస్థాన సముదాయం ఉంటే మూడు ప్రధాన వ్యవస్థలు ఒకే చోటకు చేరి ప్రజల అవసరాలు తీరుస్తాయి ఇతర బార్ సభ్యులు ఎంపికు తెలియజేసారు. న్యాయవాదులు చెప్పిన దానిపై వారు ఓ అవగాహనకు వచ్చారు. జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహతో

మిగతా 2లో

## అమెరికాలో నమోదైన అవినీతి కేసు ఆరోపణల పై

# ప్రధాని మోదీ, అమిత్ షాలకు భాగస్వామ్యం...?

- పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పాలి
- దేశంలోని ప్రతి పౌరుడికి భావ స్వేచ్ఛ ఉందన్న సంగతి బిజెపి నేతలు గమనించాలి
- నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అమెరికాలో ఆదాని పై నమోదైన కేసులో భారత పార్లమెంటు వేదికగా చర్చ జరిపి నిజ నిజాలను తేల్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20 వ తేదీన పార్లమెంటులో ఇండియా కూటమి సభ్యులు పట్టు పట్టుబట్టగా.. సహనం కోల్పోయి హెూంమంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించారని వెంటనే అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి వనపర్తి ఎమ్మెల్యే డిమాండ్ చేశారు ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1947 కంటే పూర్వం విలువలతో భారతదేశాన్ని రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశ పాలన కొనసాగిందని బిజెపి ప్రభుత్వంలో అన్ని తానే ప్రధాని మోదీ హెూం మంత్రి అమిత్ షా లు వ్యవహరిస్తున్నారని.. ప్రతిపక్ష ఇండియా కూటమి సభ్యులకు బిజెపి నాయకులు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ఎంపీలతో పాటు అంబేద్కర్ ను అవమానించారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాజీ డిసిసి అధ్యక్షులు శంకర్ ప్రసాద్ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మున్సిపల్ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు చీర్ల సత్యం సాగర్ సుమిత్ర యాదగిరి సత్యమ్మ శరవంద చంద్రకళ ఎల్ఐసి కృష్ణ భువనేశ్వరి శ్యామ్ వినోద్ యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి మండల నాయకులు గోపాల్ పేట్ మండల ఇంచార్జ్ సత్యశిల రెడ్డి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్య రేవల్లి మండల అధ్యక్షులు పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల్ల ప్రాంతాన్ని

# టూరిజం హబ్‌గా మారుస్తాం

- రాష్ట్ర పర్యాటకశాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నల్లమల ప్రాంతంలో శ్రీ ఉమామహేశ్వర దేవాలయం ను సందర్శించి ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లమల ప్రాంతంలో పర్యాటక ప్రాంతాలను ఇప్పటికే గుర్తించడం జరిగిందని వాటిని టూరిజం హబ్ గా మారుస్తూ నల్లమల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తమవంతుగా కృషి చేస్తానని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి నల్లమల ప్రాంతంలో పర్యాటక ప్రదేశాల అభివృద్ధికై ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, దేవస్థానం పాలకమండల సభ్యులు, అర్చకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
23 డిసెంబరు 2024

# సిఎంకప్ రాష్ట్ర టోర్నమెంట్‌కు బయలుదేరిన పేట జిల్లా కబడ్డి జట్టు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** హకీంపేట స్పోర్ట్స్ గ్రౌండ్ హైదరాబాద్‌లో జరిగే సిఎం కప్ జూనియర్స్ బాలికల నారాయణపేట జిల్లా కబడ్డీ జట్టు తెలంగాణ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కు బయలు దేరినట్లు ఆర్గనైజ్ సెక్రెటరీ వెంకటప్ప తెలిపారు జిల్లా ప్రధాన కార్యదర్శి దోకూరు తిరుపతి రెడ్డి క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేసి రాష్ట్రస్థాయిలో క్రమశిక్షణతో మెలిగి విజేతలుగా నిలవాల ని జిల్లాకు పాటు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మీనా కుమారి, రేణుక, రిఫరీ భీంరెడ్డి, అనిల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేలనం



**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మదనపురం 1973 74 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం కొత్తకోటలోని సాయి ఫంక్షన్ హాల్ లో గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు 50 సంవత్సరాల తర్వాత స్నేహితులందరూ ఒకే చోట కలుసుకోవడంతో ఒకరికొకరు తమ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్న చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్నారు ఆనాటి జ్ఞాపకాలు మధురస్మృతి లేదని ఆనందభాష్పాలతో వారి గత అనుభవాలను మెమరీ వేసుకున్నారు అనంతరం చదువు చెప్పిన గురువులు లతీఫ్, వీరన్న, జగన్మోహన్ రెడ్డిలను వారు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బ్రహ్మయ్య, సత్యం, లక్ష్మీకాంత్ రెడ్డి, దేవదానం, గులాం అహ్మద్, పరమేశ్వర్, ప్రకాష్, సత్యనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, మనోహర్, యాదమ్మ, వెంకటేశ్వరమ్మ, కౌసల్య, సావిత్రి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు మహిమాన్విత ఎంపిక



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** ఈనెల 30 నుంచి ప్రారంభంకానున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ కరాటే పోటీలకు జిల్లా కేంద్రానికి చెందిన మహిమాన్విత ఎంపికైనట్లు జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా జిల్లా అధ్యక్షులు, సీనియర్ కరాటే మాస్టర్ శివకుమార్ తెలిపారు. ఇటీవలే జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి సీఎం కప్ కరాటే ఎంపికల్లో మహిమాన్విత -53 కేజీల కేటగిరిలో మెరుగైన ప్రతిభ కనబరిచి ప్రథమస్థానంలో నిలిచి రాష్టస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థిని మహిమాన్వితను ఆదివారం స్థానిక డైట్ కళాశాల ఆవరణలో జీకే షోటోకాన్ చీఫ్ జి. కృష్ణయ్య అభినందించి శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సీఎంకప్ పోటీల్లో పతకం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్ట తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించినట్లు మాస్టర్ శివకుమార్ తెలిపారు. ఈ పరీక్షలో విద్యార్థులు ప్రతిభ కనబరచగా 12 మంది వైట్ బెల్టు. ఎల్లో 5, బ్లూ 4, మెరూన్ 5 బెల్టులు పొందినట్లు తెలిపారు. బెల్టులు పొందిన విద్యార్థులను, మాస్టర్ కృష్ణయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ శివ మాస్టర్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు

# ఆశాలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇచ్చేదాకా పోరాటము ఆగదు

## - ఆశాల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో ఆహోర్నిశలు పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేసేదాకా పోరాటం ఆగదని తెలంగాణ ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు. ఆదివారం రోజు ఆశాల రాష్ట్ర బస్సు జాత నారాయణపేట జిల్లా కేంద్రంకు చేరుకొన్నది.ప్రధాన రోడ్డు గుండ ర్యాలి చేసి సత్యనారాయణ చౌరస్తాలో బహిరంగ సభ జరిపారు. ఈ సభలో ఆశలనుద్దేశించి ఆమె మాట్లాడారు ,టార్గెట్లు బెట్టి పని చేయించడం ,పనికి తగ్గ పారితోషికం అంటూ ఆశా కార్యకర్తలను వేధించడం ,శ్రమ దోపిడి కి గురి చేయడం మానుకోవాలనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇక ఇదీ సాగదని దీన్ని ఎదుర్కొంటామని ఆమె హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆరోగ్యం పైన పెట్టే బడ్జెట్ను తగ్గిస్తూ పోతున్నదని విమర్శించారు . వైద్యాన్ని కార్పొరేట్ మయం చేస్తూ బడా పారిశ్రామిక వేత్తల సేవలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మునిగి తేలాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశాల కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో ఆశలకు తమ ఆరోగ్యాలను పణంగా పెడుతూ పనిచేస్తున్న ఆశాల పట్ల ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులు వివో ఏ తదితర స్కీముల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతున్నదని ఒకపక్క ప్రభుత్వాలు రిపోర్టు వెల్లడిస్తున్న మరోపక్క స్కీములలో పనిచేస్తున్న కార్మికుల పట్ల నిర్దాక్షిణంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్టంలో 17 షెడ్యూల్డ్ పరిశ్రమలు పనిచేస్తున్న 1,20,000 మంది అసంఘటిత కార్మికులకు కనీస వేతనం నిర్ణయించి అమలు చేసే విషయంలో గత కెసిఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రారంభమై సంవత్సరం గడుస్తున్న పల్లెత్ మాటలు మాట ఆడట్లేదని కార్మికుల సంక్షేమ పట్ల చిత్తశుద్ధితో ఈ పాలకులు పనిచేయట్లేదని విమర్శించారు. ఉపాధి ,విద్య, వైద్యం ప్రజలకందే మౌలిక వసతుల పైన ప్రభుత్వాలు పెట్టే ఖర్చులు ప్రతి సంవత్సరం బడ్జెట్ తగ్గిస్తూ పోతున్నాయని బడా బాబులకు లక్షల కోట్ల రూపాయలు రాయితులు కల్పిస్తున్నారని విమర్శించారు.ఆశా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగామణి కోశాధికారి సునీత .రాష్ట్రనేత నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బాలమణి మాట్లాడారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంక ట్రామిరెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం అయ్యేదాకా పోరాటం ఆగదని హెచ్చరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ఆశా యూనియన్ నారాయణ పేట జిల్లా కార్యదర్శి గౌరమ్మ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ ,జిల్లా అధ్యక్షులు బాలప్ప ,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిలయ్య గౌడ్ సిఐటియు జిల్లా నాయకులు పుంజనూరు ఆంజనేయులు గోవిందరాజు, జోషి తదితరులు మాట్లాడారు. అంతకుముందు నారిపేట జిల్లా కేంద్రంలోకి ప్రవేశిస్తున్న ఆశ బస్సుజాతకు నారాయణపేట జిల్లా ఆశ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. బోనమెత్తి తమ సమస్యలను, తమ గోడును ప్రభుత్వం వినాలని బతుకమ్మ ఆడారు. ప్రజానాట్యమండలి కళాకారులు హనుమంతు బృందం ఆధ్వర్యంలో కళారూపాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పేట పట్టణ ఆశ యూనియన్ నాయకులు ఉమాదేవి ,నిర్మల, భాగ్యమ్మ, శ్రీదేవి కోటకొండ పి హెచ్ సి ఆశా యూనియన్ నాయకులు రాధిక విజయలక్ష్మి, నాగమణి, దామరగిద్ద మండల పి హెచ్సి నాయకులు ఆనంద, వీరామణి ,మద్దూరు పి హెచ్సి నాయకులు అమృతమ్మ గుడిమల్ పీహెచ్సీ నాయకులు స్వాతి, రాధిక ,ధన్వాడ పి హెచ్ సి నాయకులు జ్యోతి, విజయలక్ష్మి మరికల్ పి హెచ్ సి నాయకులు శశికళ, అనురాధ, ఊట్కూరు పి హెచ్సి నాయకులు బాలమణి శివమ్మ ,పులిమామిడి నాయకులు పద్మమ్మ, శేషమ్మ మాగనూర్ మండల నాయకులు శాంతమ్మ పారిజాత ,కృష్ణ మండల నాయకులు అమృత పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన బాలికలు



**మక్తల్ మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16 నుండి 21 వరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో, ఇతర ప్రాంతాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ జిల్లాస్థాయి వివిధ క్రీడలలో సంగబండ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ,క్రీడా ప్రతిభను చాటి సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు వివిధ క్రీడలలో 18 మంది బాలికలు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ ,కోచ్ బి. గోపాలం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ లో శివమణి, శిరీష, శాలిని. ఖో ఖో లో మహేశ్వరి, మణికుమారి. సెటిల్ బ్యాట్మింటనలో లాస్య, అంజలి. అథ్లెటిక్స్ లో మహేశ్వరి, కవిత. వాలీబాల్ లో వైష్ణవి. సైకిలింగ్ క్రీడలకు నందిని ,లాస్య ,మేఘన, మాధురి ,చందన, నిహారిక, దీప్తి ,జెస్సి వీరందరూ ఈ నెల 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రంలోని హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, మహేశ్వరం లో జరుగు రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలలో మన జిల్లా తరపున పాల్గొంటారని కోచ్ బి.గోపాలం తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చంద్రకళ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలలో బాలికలు రాణించి పాఠశాల కీర్తి ప్రతిష్టను పెంచాలని, మా పాఠశాల విద్యార్థినులకు వివిధ క్రీడలలో మెరుగైన శిక్షణ ఉచితంగా ఇచ్చిన గోపాలముకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారిణులను, పి ఈ టి శ్రీలతను అభినందిస్తూ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# ఆర్ఎంపిల సేవలు భేష్.. : ఆర్ఎంపి ఆనంద్‌ను సన్మానించిన రాఘవేందర్ నాయక్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంపి పిఎంపి డాక్టర్స్ సేవలు మరువలేనివని. గ్రామాల్లో మారుమూల ప్రాంతాలలో గిరిజన తండాలలో రాత్రి అనక పగలనకా అన్ని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలు ఇచ్చే అరకొర డబ్బులతో గ్రామీణ వైద్యులు జీవితం గడుపుతున్నారని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాఘవేందర్ నాయక్ పేర్కొన్నారు. ఆర్.ఎం.పి, పిఎంపీల రాజపూర్ మండల అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన ఆనంద్‌ను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజలలో ఒక కుటుంబ సభ్యునిగా ఉంటూ ఏం జరిగినా ఎంత రాత్రి అయినా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ అనునిత్యం ప్రజా ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రథమ చికిత్స చేస్తున్న గ్రామీణ వైద్యులను ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గ్రామీణ వైద్యులకు ట్రైనింగ్ ఇప్పించి వారికి సర్టిఫికెట్లు ఇప్పిస్తామని చెప్పి కొంతమందికి ట్రైనింగ్ ఇప్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గ్రామాలలో వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులకు కాంగ్రెస్ ప్రభుత్వము వెంటనే రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ట్రైనింగ్ క్యాంపును మళ్ళీ గ్రామీణ వైద్యులకు అందుబాటులోకి తీసుకొచ్చి ప్రభుత్వం నుంచి గుర్తింపు సర్టిఫికెట్లు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. అసెంబ్లీ సమావేశాల ముందు స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని ఆర్ఎంపీ లు కలవడం జరిగిందని గుర్తు చేశారు. ఆర్ఎంపి మండల అధ్యక్షులు ఆనంద్ ను సన్మానించిన వారిలో రాఘవేందర్ నాయక్ తో పాటు రమేష్ నాయక్, వినోద్ నాయక్, శివకుమార్ నాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## కొత్తకోట క్రిస్మస్ ప్రేమవిందు కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ రాక



**కొత్తకోట మేజర్ న్యూస్:** మినీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా క్రిస్మస్ ప్రేమవిందు కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గంలోని క్రైస్తవ సోదర బంధు మిత్రులందరు హాజరుకావాలని మదనాపురం మార్కెట్ చైర్మన్ పల్లెపగు ప్రశాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయేజ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, 11వ వార్డు ఇంచార్జీ జే.యం మిషేక్, జే. సుభాష్, భాస్కర్, జేకే రాజు , కుర్మన్న , సుజ్ఞానం, క్రాంతి కుమార్, కృష్ణయ్యలు ఆహ్వానం పలికారు. ప్రేమానురాగాలకు శాంతి సభృతత్వానికి ప్రతీకగా నిలిచే క్రిస్మస్ పండుగ ప్రేమవిందు వేడుకలు సోమవార మధ్యాహ్నం రెండు గంటలకు కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని యంబి చర్చ్ లో కొనసాగున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొననున్నారని కావున క్రైస్తవ క్రైస్తవ బంధుమిత్ర సోదరులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి



**కోస్గి మేజర్ న్యూస్:** జాతీయ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని నారాయణపేట జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. ఆదివారం కోస్గి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న జాతీయ వాలీబాల్ పోటీలకు హాజరై మాట్లాడారు. కోస్గి లాంటి పట్టణంలో జాతీయ క్రీడలను నిర్వహించడం గొప్ప విషయమని,అందుకు సహకరించిన %జతీఎర్ఘశ్రీ% ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కొడంగల్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డికు కృతజ్ఞతలని అన్నారు.గత నెలలో నిర్వహించిన సీఎంకప్‌ను నారాయణపేట జిల్లాలో విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు క్రీడలలో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తే వారిలో ప్రతిభావంతులైన క్రీడాకారులు తయారువుతారని అన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి కి తిరుపతి రెడ్డి జ్ఞాపికను అందించారు.

## సామాజిక చైతన్య దీప్తి శారద మాత

### - భక్తిశ్రద్ధలతో శారద మాత జయంతి ఉత్సవాలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దెల్ బీడ్ గ్రామంలో వెలిసిన దివ్య జనని శ్రీ శారద మాత 172వ జయంతి సందర్భంగా ఆదివారం గ్రామంలో శ్రీ రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఆధ్యాత్మిక సామాజిక చైతన్య దీప్తిగా శారదా మాత జీవిత సందేశం మనందరికీ ఆదర్శనీయమని శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు శ్రీ రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ ఈస్ట్ జోన్ కో కన్వీనర్,సేవా సమితి ప్రధాన కార్యదర్శి అంజప్ప అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అస్పృశ్యత అంటరానితనం ఉన్న రోజుల్లో వాటికి స్వస్తి పలికి భక్తులందరినీ సమదృష్టితో చూసిన గొప్ప మాతృమూర్తి శారద మాత అన్నారు. అంతకుముందు తెల్లవారుజామున 5 గంటలకు నగర సంకీర్తన, సుప్రభాత సేవా, సాయంత్రం ఆరాత్రికం, భక్తులకు ప్రసాదం వితరణ, ప్రత్యేక భజనలు,భజన మండలి సభ్యులకు శాలువా సత్కారం చేపట్టారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శారద మాత జీవిత సందేశాన్ని వివరించారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు నర్సింలు, వెంకట్ రెడ్డి, వెంకట్రాములు, కృష్ణ, గోపాల్, జె. గోపాల్, మోహన్, కుర్వ వెంకటేష్, సాయిరెడ్డి, కృష్ణయ్య, బుగ్గప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

# రుచికరమైన వంటలు, ఆరోగ్యకరమైన ఆహారం

**- మసాలా లేని వెజ్ పాలావ్ - సేంద్రియ ఉత్పత్తుల విక్రయం**

**- అన్ని రకాల బియ్యం, చిరు ధాన్యాలు లభ్యం - తిరుమల మెస్ యజమాని అరుణ్ కుమార్ రెడ్డి**






**పాలమూరు మేజర్ న్యూస్:** వివిధ రకాల పనుల మీద పట్టణానికి వచ్చే ప్రజలకు మంచి భోజనం కావాలంటే తిరుమల మెస్సుకు రావాల్సిందే. తమ దగ్గర భోజనం చేసిన వారు మళ్లీ మళ్లీ రావాల్సిందే. ఇంటిని మరిపించే వంటలతో ఆరోగ్యకరమైన ఆహారాన్ని కస్టమర్లకు అందించడం వల్ల తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నామని తిరుమల మెస్ యజమాని అరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని న్యూ టౌన్‌లో 2009 లో తిరుమల మెస్ ను ప్రారంభించారు. శుచి,శుభ్రతకు ప్రాధాన్యత ఇ స్తూ రుచికరమైన భోజనం అందిస్తూ పలువురు మన్ననలు పొందుతున్నారు. గత 15 సంవత్సరాల తిరుమల మెస్ నిర్వహణ అనుభవాన్ని శనివారం సూర్య దినపత్రిక విలేఖరితో పంచుకున్నారు. పప్పు భోజనంతో పాటు, వెజ్ పులావ్, లేడీస్ హాస్టల్ వసతి, సేంద్రియ ఎరువులతో రైతులు పండించిన ఉత్పత్తులను ప్రజలకు పరిచయం చేస్తూ, 100 నుండి 200 సరిపడే లా క్యాటరింగ్ సదుపాయం కల్పిస్తూ ప్రశంసలు పొందుతున్నారు. రుచికరమైన పప్పు భోజనంలో ఫ్రై కర్రీ, లూజ్ కర్రి, పప్పు, సాంబార్, రసం, పెరుగు, పాపడా,ఆమ్లెట్ తో పాటు వాతావరణ పరిస్థితులను బట్టి ఆహార పదార్థాలతో కూడిన రుచి కర భోజనం అందిస్తున్నారు.

**వెజ్ పులావ్ :-** వెజ్ పులావ్‌లో క్యాలీఫ్లవర్,క్యాప్సికం, బీన్స్, ఆలు, క్యారెట్ మిక్సతో గ్రేవీ, రైతాలతో మసాలా లేకుండా అందిస్తున్నట్లు తెలిపారు.

**లేడీస్ హాస్టల్ వసతి :-** అతి తక్కువ ఖర్చుతో షేరింగ్ ఆహ్లాదకరమైన రూము వసతి కల్పిస్తూ, ప్రత్యేక వసతులతో 40 మంది వరకు ఉండేలా హాస్టల్ సదుపాయం కల్పిస్తున్నాము.

**సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం :-** సేంద్రియ ఎరువులు వాడుతూ పంటలను ఉత్పత్తి చేసిన రైతులతో ధాన్యాలు సేకరించి హోటల్ కి వచ్చిన వారికి వాటిని పరిచయం చేసి విక్రయిస్తున్నారు.

**అన్ని రకాల బియ్యం :-** మైసూర్ మల్లిక, కుజు పటాలియా, కురిమసాలి, బహు రూపి, రత్నచోఫీ,ఢిల్లీ బాస్మతి రైస్, దేశవాళీ చిట్టి ముత్యాలు, నవారా ( రెడ్ రైస్ ) స్త్రీలకు ప్రత్యేకం (కులాకర్ ) పురుషులకు ప్రత్యేకం మహా ఫీలై సాంబ, డి విటమిన్ అధికంగా ఉన్న ఇంద్రాణి, కాల బట్టీ, కృష్ణవి (బ్లాక్ రైస్) వంటి షుగర్ పేషెంట్లు, పిల్లలు ఇష్టంగా తినే బియ్యం అందుబాటులో ఉంచుతున్నారు. సేంద్రీయ వ్యవసాయదారుల నుండి సేకరించిన చిరుధాన్యాలలో కొర్రలు అరికెలు,సామలు, ఊదలు అండ్ కొర్రలు, వరిగెలు రాగులు, జొన్నలు, సజ్జలు అందుబాటులో ఉంచుతూ అడిగిన వారికి అందజేస్తున్నారు. ఎలాంటి కల్తీ లేకుండా పురాతన పద్ధతుల ద్వారా అయ్యవారిపల్లి రైతు రాము ఎద్దు గానుగ ద్వారా తయారుచేసిన పల్లి, కుసుమ, కొబ్బరి, నువ్వులు ఆముదం నూనెల ఉత్పత్తులు అందజేస్తున్నారు. తాండూరుకు చెందిన రైతు చందు నుండి దేశవాళి ఆవు నెయ్యి తమ దగ్గర లభ్యమవుతుందన్నారు.

**సీజనల్ ఫ్రూట్స్ వెజిటేబుల్స్ :-** రైతులు సేంద్రీయ ఎరువులతో ఆయా కాలాలలో పండించిన వివిధ రకాల పండ్లు, ప్రతి ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు తాజా కూరగాయలు అందజేస్తూ గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఆయా వివిధ రకాల ఉద్యోగులు, వ్యాపారులు పనుల మీద పట్టడానికి వచ్చే ప్రజలు, బ్యాంకు ఉద్యోగులు, మెడికల్ ప్రజెంటేటివ్స్, ఆయా శాఖల అధికారులు తమను బాగా ఆదరిస్తున్నారని అరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆరోగ్యంగా ఉండాలంటే సేంద్రియ ఎరువులతో పండించిన పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు , వివిధ రకాల బియ్యం, చిరుధాన్యాలు తమ దగ్గర ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని అవసరం ఉన్నవాళ్లు 9059 412769 సెల్ నెంబర్ ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు

## సీఎం రేవంత్ రెడ్డి రియల్ హీరో...



**- ప్రీమియర్ షో అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం అభినందనీయం**

**- మృతురాలి కుటుంబానికి పుష్ప 2 సినిమా లాభాల్లో 10 శాతం నష్ట పరిహారంగా ఇవ్వాలి**

**- సినీ హీరో అల్లు అర్జున్. చిత్ర యూనిట్. సంధ్య థియేటర్. యజమానిపై చర్యలు తీసుకోవాలి**

**- రాష్ట్ర బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రియల్ హీరో అని హైదరాబాద్ సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన మహిళ కుటుంబానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారని రాష్ట్ర బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ అన్నారు.. పుష్ప 2 సినిమాను కుటుంబంతో కలిసి వీక్షించేందుకు వెళ్లిన మహిళ ఆమె కుమారుడు తొక్కిసలాట కు గురై మహిళ మృతి చెందడంతో పాటు ఆమె కుమారుడు బ్రెయిన్ డెడ్ తో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని ఆయన తెలిపారు పుష్ప 2 సినిమా హీరో అల్లు అర్జున్ చిత్ర యూనిట్ సంధ్య థియేటర్ యాజమాన్యంపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.. ఈనెల 20న మనవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేసిన అంశాల్లోని కొన్నింటిని పరిగణలోకి తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడుతూ ఇకనుండి తెలంగాణ రాష్ట్రంలో ప్రీమియర్ షోలకు అనుమతి రద్దు చేస్తున్నట్లు అసెంబ్లీ సాక్షిగా ఆదేశాలు జారీ చేయడం శుభ పరిణామం అన్నారు ప్రభుత్వం తరపున మృతురాలి కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సీఎం ఆదేశాలు ఇవ్వడం పట్ల రాచాల యుగేందర్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ అభినందించారు. పేదల పట్ల రేవంత్ రెడ్డికి ఉన్న అభిమానం మరోసారి నిజమైందని ఆయన గుర్తు చేశారు.. పుష్ప 2 సినిమాలో వచ్చిన లాభాల్లో 10 శాతం వాటాను మృతురాలి కుటుంబానికి నష్టపరిహారంగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు సినీ ఇండస్ట్రీ బతకాలంటే వంద రూపాయల టికెట్లను మాత్రమే విక్రయించాలని రాచాల కోరారు. బిసి పొలిటికల్ జేఏసీ జాతీయ మానవ హక్కుల కమిషన్ లో ఇచ్చిన చాలా అంశాలను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి అందుకు అనుగుణంగా అసెంబ్లీ సాక్షిగా సినీ ఇండస్ట్రీ లో కొత్త నిబంధనలను అమలు చేస్తూ ఆదేశాలివ్వడం పట్ల రాచాల యుగేందర్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కష్టాల్లో బీసీ పొలిటికల్ జేఏసీ ఎప్పుడు కూడా ముందు వరుసలో ఉండి పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు..

## ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్




**పాలమూరు మేజర్ న్యూస్:** ఆశ వర్కర్లకు కనీస వేతన అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ డిమాండ్ చేశారు. తెలంగాణ హెల్త్ కమ్యూనిటీ వర్కర్స్ యూనియన్ ఆశ రాష్ట్ర జాత ఆదివారం జిల్లాకు వచ్చిన సందర్భంగా మున్సిపల్ టౌన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18000 వేలు ఇవ్వాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని,సంబంధం లేని పనులు చెప్పరాదని, అధికారుల వేధింపులు ఆపాలని. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట రాములు, రాష్ట్ర నాయకులు ఏ రాములు, చేటు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కురుమూర్తి, జాత బృందం సభ్యులు బాలమణి పద్మ సాధన గంగామణి నీలాదేవి సునీత, సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్ రాజ్ కుమార్, యూనియన్ నాయకుల యాదమ్మ సావిత్రి సుగుణ భాగ్య సునీత పాల్గొన్నారు.

## మాల యోధులు పివి రావు కు ఘనంగా నివాళులర్పించిన మహానాడు నేతలు

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మాల మహానాడు ఆధ్వర్యంలో ఆదివారం మాల యోధులు పీవీ రావుకు ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ పీవీరావు వర్థంతి స్వాతంత్ర్య సమర యోధులు గుడిసెల వెంకటస్వామి( కాక )వర్థంతి సందర్భంగా అచ్చంపేట లో మాల మహానాడు,ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో ఆదర్శ నాగర్ పీవీ రావు భవన్ లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు కె. ఆంజనేయులు మాట్లాడుతూ పీవీ రావు, కాక,దళిత జాతి హక్కుల కోసం నిరంతరం శ్రమించిన మాల యోధులు అని కొనియాడారు పీవీ రావు కాక లు వ్యక్తులు కాదు శక్తులు అని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నేతలు కుంద మల్లికార్జున్, కె బాలస్వామి,రవీందర్, జనార్ధన్, అనీల్, వెంకటేశ్, శ్రీను వాస్, సుధాకర్ బాబు, పాండు, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే అమిత్ షా కేంద్రమంత్రిగా ఉన్నారు

### - అంబేద్కర్ వీరాభిమాని బాల్ లింగం



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని మల్లేపాగ బాలయ్య సేవా సొసైటీ వస్థాపకులు.. అంబేద్కర్ వీరాభిమాని రాజాపూర్ మండలం నర్సింగ్ తండా గ్రామపంచాయతీ ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన బాల్ లింగం డిమాండ్ చేశారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్ షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యల్ని ఉపసంహరించుకుని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కు, ఆయన సిద్ధాంతాలకు బీజేపీ వ్యతిరేకమని వారు మండిపడ్డారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ను, ఆయన రచించిన రాజ్యాంగాన్ని గౌరవించకూడదని మనుస్మృతి, ఆర్ఎస్ఎస్ భావజాలం అమిత్ కు నేర్పుతోందన్నారు. దళితులను ఈసడించడమే పనిగా పెట్టుకున్న సంఘ్ పరివార్ దళితులకే కాదు, సామాజిక న్యాయం కోరుకునే వారందరికీ స్ఫూర్తి ప్రధాత డా. అంబేద్కర్ ను అవమానించడం చాలా సులువైన వ్యవహారంగా మారిందన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యసభలో “అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అనడం ఫ్యాషన్ అయిపోయిందని... ఇన్నిసార్లు భగవంతుడి పేరు తలిస్తే ఏడు జన్మల దాకా స్వర్గ ప్రాప్తి కలిగేది” అని అన్నారన్నారు. సంఘ్ పరివార్ అంబేద్కర్ ప్రధాన పాత్ర పోషించి రూపొందించిన భారత రాజ్యాంగం మీద ఇసుమంత గౌరవం కూడా లేదని అనేకసార్లు రుజువైందన్నారు. ఆఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన అమిత్ షా నోటికొచ్చినట్టు అంబేద్కర్ అని అయిదుసార్లు అని ప్రతిపక్షాల మీద విరుచుకుపడ్డారని, అమిత్ షా ప్రతిపక్షాలను దుయ్యబట్టడానికే ఈ మాట ప్రస్తావించి ఉండవచ్చు. కానీ ఈ క్రమంలో అంబేద్కర్ నూ తీవ్రంగా అవమానించారన్నారని తక్షణమే కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా బాల్ లింగం డిమాండ్ చేశారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు యువకుడు ఎంపిక



**కృష్ణ మేజర్ న్యూస్ :** సీఎం కప్ రాష్ట్ర స్థాయి సైక్లింగ్ క్రీడా పోటీలకు ముడమాల్ గ్రామ యువకుడు కటికెల పరుశురాములు ఎంపికైనట్లు విశ్రాంత పిఈటి గోపాలం తెలిపారు. జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో జిల్లా శిక్షణ కలెక్టర్ గరీమ నరుల మెడల్స్ తో యువకుడిని అభినందించారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభతో జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పిఈటి గోపాలం, జడ్పీ హైస్కూల్ పీఈటి మీనా కుమారి పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి చిన్నారెడ్డి ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన తోకల పద్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి లు ఆ కుటుంబానికి 5000 రూపాయలు పంపించగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చింతల చెన్నయ్య రాచాల నిరంజన్ గౌడ్ తదితరులు ఉన్నారు

## కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



**అలంపూర్ మేజర్ న్యూస్ :** పార్లమెంటు సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అలంపూరు పట్టణంలో నేడు చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా తుమ్మల రవికుమార్ మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వం దళితులపై చిచ్చు పెడుతూ ఉన్నారని ఖండించారు. ఒకవైపు ఎస్సీ వర్గీకరణ చేసి మరోవైపు అంబేద్కర్ విమర్శిస్తూ మాదిగ మాలలకు కొట్లాటలు పెట్టించే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఈ విషయాన్ని మందకృష్ణ మాదిగ ఆలోచిస్తే లేదని పార్లమెంటులో అమీషా మాట్లాడిన మాటలపై ఎందుకు ఖండించడం లేదని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రవికుమార్ ప్రశ్నించారు. కులాలకు కొట్లాటలు పెడుతూ బిజెపి ప్రభుత్వం ఒకవైపు మాదిగలకు సపోర్టు చేస్తూ మాలలకు అన్యాయం చేయడం ఎంతవరకు సభవని దేశంలోని ఉన్న 59 ఉపకులాలలో మాదిగలను భుజస్పందాలపై వేసుకుంటూ ఎందుకు నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారని అన్నారు. దేశంలోని ఆయా రాష్ట్రాలలో ఏసీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు జడ్జి చేత తీర్పు ఇప్పించిన బిజెపి ప్రభుత్వం ఎస్సీలకు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నారని మాల మాదిగలపై ఎందుకు నిర్లక్ష్యం చేస్తూ కొట్లాట పెట్టిస్తున్నారని ఆయన అన్నారు దేశంలోనే ఉన్న ఎస్సీలు ఐకమత్యం అయితే ఆయా రాజకీయ పార్టీలు పునాది అవుతాయని అన్నారు. రాబోయే ఎలక్షన్లలో బిజెపికి దళితులు తమ ఓటు హక్కుతో రుచి చూపిస్తారని తెలిపారు. ఏసీలలో ఉప కులాలైన మాల మాదిగలకు బిజెపి నాయకులు కొట్లాటలు పెట్టిస్తున్నారని ఈ విషయం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మందకృష్ణ మాదిగ తెలుసుకోవాలని అన్నారు. ముందు ముందు జరగబోయే పరిణామాలు బిజెపి ప్రభుత్వం మాల మాదిగలకు కొట్లాటలు పెట్టించి జరగబోయే పరిణామాలను ఊహించుకొని మాల మాదిగల అభివృద్ధి దిశగా రిజర్వేషన్లను పెంచుకున్న విధంగా కృషి చేయాలని ఆయన సందర్భంగా తోటి మాదిగ సోదరులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజన్న, విజయ భాస్కర్, తుమ్మల రవి, వి మద్దిలేటి, ధర్మరాజు, రజిని బాబు, బుచ్చన్న, హరీష్,సిపిఐ పెద్దబాబు, టైగర్ మద్దిలేటి, చైతన్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి



**వంగూరు మేజర్ న్యూస్.** అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్వకుర్తి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పండితరావు డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటులో కేంద్రమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని అవమానించే విధంగా ఉన్నాయని విమర్శించారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కడమే అన్నారు. రాజ్యాంగం ద్వారా ఉన్నత పదవులు అనుభవిస్తూ చట్టసభల్లో అంబేద్కర్ ను అవమానించడం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. ఇలాంటి విషయాలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నేడు అచ్చంపేట పట్టణంలో మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే నిరసన ర్యాలీ కి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ సీనియర్ నాయకులు యాదగిరిరావు వెంకట్ రెడ్డి జంగయ్య జనార్ధన్ గఫూర్ నరేందర్ గౌడ్ దశరథం సురేష్ సైదులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలి

### - విజయ డైరీ చైర్మన్ దొడ్ల నర్సయ్య యాదవ్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల కేంద్రం అచ్చంపేట మండల అధ్యక్షులు దొడ్ల నర్సయ్య యాదవ్ మరియు యూత్ కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి అని విజయ డైరీ చైర్మన్ దొడ్ల నరసయ్య యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం అచ్చంపేట పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్ గురించి హేళన చేస్తూ పదేపదే అంబేద్కర్ దేవుడుని తలిస్తే స్వర్గానికి వెళ్తారని మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు అన్నారు,అదే విధంగా నేడు సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా అచ్చంపేట ఎంఎల్ఏ క్యాప్ ఆఫీసు నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా మల్లు రవిగారు,డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డా,, వంశీ కృష్ణ, ఎంఎల్‌సి కుచకుళ్ళ దామోదర్ రెడ్డి, కల్వకుర్తి ఎంఎల్ఏ కస్సిరెడ్డి నారాయణ రెడ్డి, పాల్గొంటున్నారని, కావున కాంగ్రెసు పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అందరు ర్యాలికి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేణయ్య, వినోద్, శక్రు, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## అమిషా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు డిమాండ్



**లింగాల, మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ ప్రజల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడడం సరికాదని, పార్లమెంటులో అంబేద్కర్ పట్ల అనుచితంగా మాట్లాడుతూ రాజ్యాంగం ను అవమానపరిచి నటువంటి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రాజ్యసభలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమీషా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లింగాలలోని అంబేద్కర విగ్రహం వద్ద ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిబంధనలకు లోబడి నిర్వహిస్తున్న పార్లమెంటు సమావేశాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించడం విచారకరమని అన్నారు. అంబేద్కర్ జన్మదినాన్ని ప్రపంచంలోని 150 దేశాలు జరుపుకుంటున్నామని అంతటి మహా మేధావిని నిండు పార్లమెంటులో అంబేద్కర్ను అవమాన పరచడం చూస్తే కేంద్ర హెూం శాఖ మంత్రి అవగాహన రాహిత్యం బయటపడిందని విమర్శించారు. భారత దేశంలోని సర్వజనులకు దశ దిశను భారత రాజ్యాంగ ద్వారా నిర్దేశించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను కించపరిచే విధంగా అమిత్ షా వాక్యాలను ఖండిస్తూ బిజెపి ప్రభుత్వం అమీషాను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేస్వంత వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చేంచేటి శివ, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, కురువ శ్రీశైలం,గద్ద బాలరాజు, వెంకటయ్య, రవి, సలేశ్వరం, గుత్తి వెంకటయ్య, నాగయ్య, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కొత్తపల్లి ఆంజనేయులు

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులంబ గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడుగా కొత్తపల్లి ఆంజనేయులు అలియాస్ (అంజి) ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన కొత్తపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ.. గతంలో నన్ను రియల్ ఎస్టేట్ సంఘం అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నుకోవడం జరిగిందని, నాపై ప్రేమ అభిమానంతో రెండవసారి కూడా నన్ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యుల అందరికీ మరియు రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అదేవిధంగా గతంలో రియల్ ఎస్టేట్ పై ఉన్న సమస్యలపై అందరికీ సమన్యాయం జరిగే విధంగా కృషి చేశానని, ప్రస్తుతం కూడా అలాంటి సమస్యలు ఏవైనా తమ దృష్టికి వస్తే పరిష్కార దిశగా అడుగులు వేస్తానని, స్వలాభం చూసుకోనని అందరి రియల్ ఎస్టేట్ సంఘం నాయకుల సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలుపుతూ నన్ను రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. ఇలాంటి ప్రేమ ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ నాపై ఉండాలని మనస్ఫూర్తిగా మరొక్కసారి అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

# ప్రభుత్వ బడిలోని ఉపాధ్యాయులే విద్యార్థులకు తల్లిదండ్రులు

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

## - రాజాపూర్ ఉపాధ్యాయురాలుని ప్రశంసించిన ఎమ్మెల్యే



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** సమాజానికి ఆదర్శ ప్రాయుడుగా ఉపాధ్యాయులు ఉండాలని.. ఉపాధ్యాయులు గౌరవించబడితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వ బడిలోని ఉపాధ్యాయులే... విద్యార్థులకు తల్లిదండ్రులని మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో నిర్వహించబడిన ఎమినేంట్ టీచర్స్ అవార్డు 2024 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు చక్కని బోధన చేసిన రాజాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పుష్పలతను ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు నిరక్ష్యరాసులుగా ఉంటారని.. విద్యార్థులను వారు పట్టించుకునే పరిస్థితుల్లో ఉండకపోవచ్చు కాబట్టి ఉపాధ్యాయులే వారి తల్లిదండ్రులుగా వ్యవహరిస్తూ విద్యార్థుల యొక్క బాగోగులను చూడాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని 17 మండలాల నుంచి ఒక్కొక్క ఉపాధ్యాయుని ఎంపిక చేసి ఎమినెంట్ టీచర్స్ అవార్డును ఇచ్చినందుకు విద్యాభివృద్ధి వేదిక సభ్యులను ఈ సందర్భంగా శాసనసభ్యులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చక్కటి విద్యను బోధిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న రాజాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పుష్పలతను ఎమ్మెల్యే ప్రశంసించడం అభినందనీయమని పి ఆర్ టి యు మండల అధ్యక్షులు గోపికాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రత్యేక ఆకర్షణగా మహారాష్ట్ర క్రీడాకారుడు



**కోస్గి మేజర్ న్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న జాతీయ వాలీబాల్ అండర్ 19 పోటీలలో మహారాష్ట్రకు చెందిన వాలీబాల్ క్రీడాకారుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. మహారాష్ట్ర అండర్ 19 వాలీబాల్ ప్లేయర్ ఆకాష్ (18) 7.2 అడుగులతో టోర్నమెంట్‌లోనే అతి పొడుగు వ్యక్తిగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.దేశవ్యాప్తంగా 33 జట్లు పోటీలలో పాల్గొనగా ఆకాష్ మహారాష్ట్ర కు ప్రతినిత్యం వహిస్తున్నాడు. టోర్నమెంట్లోనే అతి పొడవు వ్యక్తిగా ఉన్న ఆకాష్ తో పలువురు ఫోటోలు,సెల్ఫీ లు తీసుకోవడం గమనార్హం.

# మృతుని కుటుంబాని పరామర్శించి నివాళులు అర్పించిన మాజీ సర్పంచ్ వాకిటి సత్యం



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో వడ్ల నాగేంద్రం చారి (85),సం, ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆజ్జకొల్లు మాజీ సర్పంచ్ వాకిటి సత్యం వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి ని సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ కుర్వ బుచ్చన్న, రాములుగౌడ్, పరశురాం రెడ్డి, నారాయణ, బాలకృష్ణ రెడ్డి, గుంటిపల్లి సవరన్న, పాల్గొన్నారు.

# సెలవుల్లో వేళ్ళే వారు జాగ్రత్తలు పాటించాలి. రేవల్లి : ఎస్ఐ రాము



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల ప్రజలకు రేవల్లి ఎస్ఐ రాము సూచనలు చేశారు.ఎస్ఐ రాము మాట్లాడుతూ దగ్గరలో రెండు పండుగలు వస్తున్నాయి, అందులో ఒకటి క్రిస్మస్ పండుగ, ఇంకొకటి సంక్రాంతి పండుగ కావున, ఈ పండుగలకు స్కూళ్లకు మరియు కాలేజీలకి సెలవులు ఉండటం వలన చాలా మంది ఇళ్లకు తాళాలు వేసి బంధువుల ఇంటికి వెళ్లడం, వేరే ఊరికి వెళ్లేటప్పుడు వాళ్ళు తాళాలు వేసుకొని వెళ్లిపోతున్నారు. అటువంటి ఇండ్లలో దొంగతనాలు అవడం మనం చూశాము. ఇంటికి తాళం వేసినప్పుడు పక్కింటి వాళ్ళకి, బంధువులకు చెప్పడం, వీలైతే పోలీస్ స్టేషన్లో చెప్పడం, విలువైన వస్తువులను, డబ్బులను బ్యాంకులో దాచుకోవడం వంటి కొన్ని జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.

# బాధితుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** చెన్నూరు గ్రామానికి చెందిన చెన్నమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబానికి మున్ననూరు గ్రామానికి చెందిన వంగూరు జగన్నాథం మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఏదుల అనంతపూర్ గ్రామానికి చెందిన ఆవుల రుక్కునమ్మ మృతి చెందడంతో వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయల చొప్పున 15000 రూపాయలు పంపించగా ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కుటుంబాలకు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధీరమల్లు యాదవ్ ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# మాజీ వార్డు సభ్యురాలు మృతి ..



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు కుంటేనికి పుల్లమ్మ (104) శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.గతంలో కోస్గి గ్రామపంచాయితి 6వ వార్డుకు రెండు పర్యాయాలుగా సేవలు అందించారు. పుల్లమ్మ మృతి పట్ల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్ ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమిత్తము వారి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలను అందించారు.పుల్లమ్మకు నివాళులు అర్పించిన వారిలో నాగులపల్లి నరేందర్, టైటాన్ వెంకట్, ప్రభాకర్ గౌడ్, సత్యం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు ఖాజామైనోద్దీన్ ఇక లేరు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన ఖాజామైనోద్దీన్ ప్రత్యేక తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమకారుడు, ముఖ్యంగా మలిదశ ఉద్యమంలో నవాబుపేట్ మండలంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం వివిధ నిరసన,ఆందోళన కార్యక్రమాలలో పాల్గొంటూ యువతరానికి, విద్యార్థులకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆవశ్యకతను, బోధిస్తూ, రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక భూమి పోషించారు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత నవాబుపేట్ మండల కో ఆప్షన్ మెంబర్‌గా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవలందించారు. ఖాజామైనోద్దీన్ గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి చికిత్స పొందుతూ,నిన్న ఆదివారం తుది శ్వాస విడిచారు. ఖాజామైనోద్దీన్ మృతి పట్ల పలువురు ప్రముఖ నేతలు దిగ్భ్రాంతికి వ్యక్తం చేశారు.ఆయన పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని, పలువురు ప్రముఖులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గొర్రెలు మరణించి తీవ్రంగా గాయపడిన కాపరిని ఆదుకోవాలి

## - టిడిపి పట్టణ అధ్యక్షుడు గోపాల్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా ధన్వాడ మండలానికి సంబంధించిన గొర్రెల కాపరి మల్లేష్ గొర్రెలను మేపులకు ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా దాచేపల్లి అలంకార్ థియేటర్ సమీపంలో గొర్రెల మంద రోడ్డుపై వెళ్తున్న సందర్భంలో ప్రవేట్ ట్రావెల్స్ బస్సు గొర్రెల మందపై ఎక్కించడం జరిగినదనీ ఈ ప్రమాదంలో 165 గొర్ల మృతి చెందారని అలాగే గొర్ల కాపరి అయిన మల్లేష్ కు తీవ్ర గాయాలైన వని నారాయణపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు గోపాల్ యాదవ్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు.ఈ ఘటనలు జరగడం దురదృష్టకరమని ప్రభుత్వం మల్లేష్ కు మెరుగైన వైద్యం అందించాలని, చనిపోయిన గొర్లకు ప్రభుత్వం ఆర్థికంగా డబ్బులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

# మాజీ మంత్రి వెంకటస్వామికి ఘన నివాళి అర్పించిన అధికారులు



**పాలమూరు మేజర్ న్యూస్ :** మాజీ కేంద్రమంత్రి జీ వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ఆదివారం కలెక్టరేట్ కార్యాలయ ప్రధాన సమావేశం మందిరం లో కేంద్ర మాజీమంత్రి జి. వెంకటస్వామి చిత్రపటానికి అర్.డి.ఓ నవీన్, జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాకె.కృష్ణ, జిల్లాఅధికారులు, సిబ్బందిపూలమాలవేసి నివాళులు అర్పించారు.

# మైనారిటీ బాలుర జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గురించి 1729 నెంబర్ కు గల విశిష్టత గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది..గణిత లెక్చరర్ సలెహ జబీన్ గారు శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్రానికి చేసిన సేవలను కొనియాడారు..ఈ కార్యక్రమం లో కళాశాల అద్యాపక బృందం విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# కొత్త గార్లపల్లి గ్రామ బీజేపీ బూత్ కమిటీ అధ్యక్ష ఎన్నిక



**మక్తల్ మేజర్‌న్యూస్** బీజేపీ రాష్ట్ర జిల్లా ఆదేశానుసారం బీజేపీ సీనియర్ నాయకులు కుర్వ లింగం నరేందర్ బ్యాటరీ రాజు ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని 8వ వార్డ్ బూత్ నంబర్ 145లో గ్రామస్థుల అధ్యక్షుల సహకారంతో పుట్కలి అంజప్పను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం ప్రధాన కార్యదర్శులు కుర్వరాజు మల్లేష్ బియల్ ఓ 2 గుండు రమేష్ 8మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజాగౌడ్ సత్యరెడ్డి మల్లేష్ శేఖర్ అశోక్ అంజప్ప తయప్ప మహదేవ్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



**వనవర్తి టౌన్ వేంజర్‌న్యూన్:** వనపర్తి మున్సిపాలిటీ 12వ వార్డు రాజనగరంలో అనారోగ్యంతో మరణించిన ముద్దంగుల బాలమ్మ కుటుంబానికి 5000 /- రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి మున్సిపాలిటీ రాజనగరం 12వ వార్డుకు చెందిన ముద్దంగుల బాలమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు వనపర్తి %మీూా% తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రాజనగరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. మరణించిన ముద్దంగుల బాలమ్మ మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో గొర్ల కాపరుల సంఘం మాజీ అధ్యక్షుడు పెండెం కురుమూర్తి యాదవ్,మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి నక్కరాజు, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కొత్తగొల్ల శీను, కందూరు గోపాల్, గొడుగు సత్యనారాయణ, ముద్దంగుల రమేష్, పెండెం కురుమూర్తి ఆటో, సోషల్ మీడియా కరాటి రాధాకృష్ణ,బోయ కురుమూర్తి, దేశెట్టి రాములు, గొడుగు రామకృష్ణ, నక్క కృష్ణయ్య, వనపర్తి యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంబటి రమేష్ పాల్గొన్నారు

# అంత్యక్రియలకు14,000ల ఆర్థిక సహాయం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిది లోని పోమాల్ గ్రామంలో కుక్కింద సరోజ (28)ఆమె కుమారుడు అక్షయ్,కూతురు దివ్యల అకాల మరణానికి చింతిస్తూ పోమాల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సంఘం ఆధ్వర్యంలో అంతిమ సంస్కారానికి 5000ల ఆర్థిక సహాయం అందించారు.సరోజ భర్త మల్లేష్ యొక్క పదవ తరగతి సహచర స్నేహితులు సరోజ అంత్యక్రియలకు మరో 9000ల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొందుటి నరేష్,ఉపాధ్యక్షులు కుక్కింద రాములు,ప్రధాన కార్యదర్శి మందుల యాదయ్య,మాజీ ఎంపిటిసి కుక్కింద నర్సింలు, కుక్కింద చిన్న వెంకటయ్య, వీరాసముద్రం వెంకటయ్య, బుడ్డోళ్ళ ఆంజనేయులు, అలవేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
23 డిసెంబరు 2024

## నారాయణపేట జిల్లాలో విషాదం





**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రములోని రావుల పల్లి రోడ్డు లో ఉన్న హెచ్ పీ గ్యాస్ గోదం లో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు, గుండు మాల్ మండల కేంద్రానికి చెందిన నరేష్, మృతి చెందగా అదే గ్రామానికి చెందిన కృష్ణ, కోయిలకొండ మండలం అవంగపట్నం గ్రామానికి చెందిన నవీన్, వీళ్ళిద్దరికీ తీవ్రంగా గాయపడంతో చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ఆసుపత్రికి తరలించారు,

## గుంతలను మట్టి వేసి పూడ్చిన మాజీ వార్డు సభ్యుడు



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గిపట్టణంలోని 9వ వార్డు బ్రాహ్మణ వీధిలో గల సమస్యలను పరిష్కరించాలని కాలనీ ప్రజలు మున్సిపాలిటీలో ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో మాజీ వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్ నర్సింలు స్పంధించి ఆదివారం జెసిబి, ట్రాక్టర్లతో గుంతలలో మట్టి వేసి చదును చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ వయసు పెరిగిన పెద్దలు, పిల్లలు,వాహనదారులు ఈ గుంతల్లో పడి చాలా మందికి సైతం గాయాలయ్యాయని వాపోయారు. మాజీ వార్డు సభ్యులు వెంకట్ నర్సిములు స్పందించి గుంతలు పూడ్చినందుకు ప్రజలు సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోనేరు సాయప్ప, చెన్నప్ప, గూడెపు రాములు, కూర చెన్నారెడ్డి పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం గట్టు మండల పరిధిలోని బోయలు గుండె గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర్ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఈ సంవత్సరం రైతులకు, అన్ని ప్రజలకు అన్ని రకాల అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటేష్, మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, నాయకులు రామాంజనేయులు, ఉరుకుందు, మోహన్ గౌడ్, యుగంధర్ గౌడ్, వీరేష్ గౌడ్, బసవరాజు గౌడు, రాజాప్ప గౌడ్, రామకృష్ణ నాయుడు, గోవిందు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ సంఘం ఎన్నికలో మద్దూరు మండలనికి చెందిన వ్యక్తి కీ చోటు



**మద్దూరు మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా మద్దూరు మండలం కాజీ పుర్ గ్రామానికి చెందిన రఘు యాదవ్ ను జిల్లా యాదవ సంఘం నాయకులు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# అంతర్జాతీయ స్థాయిలో వాలీబాల్ ప్రతిష్టను పెంచాలి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి
- పోటీలలో పాల్గొన్న అండర్ 19 బాలుర జట్లు
- 21 రాష్ట్రాలు,4కేంద్రపాలిత ప్రాంతాలు,7జాతీయ స్కూల్ జట్లు
- కోస్గిలో అట్టహాసంగా ప్రారంభమైన జాతీయ వాలీబాల్ పోటీలు








**కోస్గి మేజర్ న్యూస్:** అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి దేశ వాలీబాల్ ప్రతిష్టను పెంచాలని కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు. కోస్గి పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం కోస్గి పట్టణంలో 68వ పాఠశాల క్రీడా సమాఖ్య అండర్19 బాలుర విభాగములో జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఇందులో 21 రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాలు, 7 కేంద్ర పాఠశాలల జట్ల నుండి దాదాపుగా 400 మంది క్రీడాకారులు 100 మంది జట్టు కోచ్ మేనేజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దేశంలోని ప్రతి రాష్ట్రము నుండి వాలీబాల్ పోటీలలో క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి క్రీడలపై ప్రత్యేకమైనటువంటి అభిమానం ఉందని అందువల్లే జాతీయ క్రీడలు కొడంగల్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రతి గ్రామీణ స్థాయి క్రీడాకారుడు జాతీయస్థాయిలో ఎదగాలన్నదే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశమని అన్నారు. అందుకే అన్ని విభాగాలలో సీఎం కప్ జిల్లా స్థాయి లెవల్ క్రీడలను దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. మొట్టమొదటి సారిగా నారాయణపేట జిల్లాలోనే ఇంత అద్భుతంగా జాతీయస్థాయి వాలీబాల్ క్రీడను నిర్వహించడం గర్వించదగిన విషయామని, రాష్ట్రంలోనే మారుమూల పట్టణమైన కోస్గిలో జాతీయ వాలీబాల్ పోటీలు నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో క్రీడలను మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాబోవు రోజులలో మరిన్ని రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి క్రీడలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.క్రీడాకారులు ఆటలో గెలుపోటములను సమాన స్థాయిలో స్వీకరించాలని సూచించారు. క్రమశిక్షణతో తమ ప్రతిభను వాలీబాల్ ఆటలో చూపించాలని హితవు పలికారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుండి వచ్చినటువంటి క్రీడాకారులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించి పోటీలను జెండాఊపి ప్రారంభించారు. వాలీబాల్ కోర్టులో రిబ్బన్ కట్ చేసి తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌ను ప్రారంభించారు.అంతకుముందు కర్వేన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు అలరించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వార్ల విజయకుమార్, ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల,జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు,ఇంచార్జి తహశీల్దార్ మల్లిఖార్జున రావు, ఎంపీడీఓ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, డివైఎస్ఓ శెట్టి వెంకటేష్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సుదర్శన్,అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ పాపిరెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజర్లు శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, బాలరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా రాష్ట్రాల నుండి వచ్చినటువంటి సెలక్షన్ కమిటీ మెంబర్లు, కోచ్, మేనేజర్లు, వ్యాయామ దర్శకులు రవికుమార్,సాయినాథ్,కతలప్ప,రాజు,శేఖర్, బాలరాజ్, నీరటి రఘు, మౌలాలి, రాజశేఖర్,రామకృష్ణ రెడ్డి,అక్తర్,రూప రాజేశ్వరి, రాధిక, పర్వీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘువర్ధన్ రెడ్డి,బెజ్జు రాములు,తుడుం శ్రీనివాస్,మాస్టర్ శ్రీనివాస్,నాగులపల్లి నరేందర్,ఇద్రిస్,నాగులపల్లి శ్రీనివాస్,హరికుమార్, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు..

## సిఎంఆర్ఎఫ్ చెక్కులని అందించిన ఇస్మాయిల్



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ మహమ్మద్ ఇస్మాయిల్ ఆదివారం అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ టౌన్ కు చెందిన %+% వెంకటేశ్వర్లు కి సిఎంఆర్ఎఫ్ రూ.97,500/- మరియు అలంపూరు మండల పరిధిలోని బుక్కాపురం గ్రామానికి చెందిన కుర్వ రాకేష్‌కి సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.60,000/-రూపాయల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లూరు నారాయణ రెడ్డి, బోయ ఆంజనేయులు, కుర్వ మధు తదితరులు ఉన్నారు.

## సీఎం కప్ పోటీలో సత్తా చాటిన మైనారిటీ గురుకుల విద్యార్థినిలు



**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన సీఎం కప్ పోటీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ గర్ల్స్-3 విద్యార్థినిలు తనలో ఉన్న నైపుణ్యాలను కనబచ్చి వివిధ క్రీడలలో పథకాల తోపాటు రాష్ట్ర స్థాయి పోటీలలో అర్హత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సురేఖ తెలిపారు. సాదియ జబీన్‌చెస్‌లో గోల్డ్, రూప లత యోగాలో గోల్డ్, తేజస్విని కబడ్డీలో గోల్డ్, అయిషా బాను, మంజుశ్రీ నెట్ బాల్ లో గోల్డ్, ఆయేషా బాను, తారక, మాధవి, అత్యుత్య క్రీడాలో గోల్డ్, సెపుర రెజ్లింగ్ లో గోల్డ్, రేష్మ, అంజం, తస్లీమ్, నెట్ బాల్‌లో సిల్వర్, మాలియా కరాటేలో సిల్వర్, పథకాలు సాధించినట్లు తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తైలం శైలజ అభినందించారు. పథకాలు సాధించిన క్రీడాకారులను పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు అభినందించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757